# చిట్టి కథ

- జెన్



## పగిలిన బొమ్మలు

ఒక భగ్న ప్రేమికుడు.
ఒక భగ్న ప్రేమికురాలు.
బిజినెస్ మీటింగ్ కోసం
ఓ రెస్టారెంట్‌లో కలుసుకున్నారు.
షోకేస్‌లో వింత బొమ్మలు.
అందంగా ఉన్నాయి.
'చేజారిపోయి..
ఓ అబ్బాయి బొమ్మ, అమ్మాయి బొమ్మ
రెండు ముక్కలైపోయాయి.
వాటికి అతుకులు పెట్టాం'
అని వివరించాడు మేనేజర్.
ఇద్దరి కళ్లల్లో వెలుగు.
ఓ సమస్యకు పరిష్కారం.



## నాలుగు పాత్రలు

మొన్నటి స్నేహితుడు.
నిన్నటి భర్త.
నేటి మాజీ భర్త.
రేపటి కక్షిదారు.
ఒకే వ్యక్తి..
ఆమె జీవితంలో
నాలుగు పాత్రలు!



## పెన్

ఆమెకు
పెన్ను తీసుకెళ్లే
అలవాటు లేదు.
అతని దగ్గర
రెండు పెన్నులు
ఉంటాయి.
ప్రతి క్యాంపస్
ప్రేమకూ
ఓ నేపథ్యం.



## ఆమె..

ప్రమాద సమయానికి
వెనుక సీట్లో ఉండేది.
ఇప్పుడు..
విండోఫ్రేమ్ మీద
ఫొటోగా ఉన్నది.
ఆ ఫొటోకు ఓ దండ.



## సమయం

'మీ నాన్న
మీకిచ్చిన అత్యుత్తమ
బహుమతి?'
ఆ ఏడాది ఐఐటీ టాపర్‌ను
అడిగింది మీడియా.
'ఎంత ఒత్తిడిలో అయినా..
రోజూ ఓ గంట సమయం'
జవాబిచ్చాడు విజేత.